క్లుప్తంగా

నేటి నుంచి ఆత్మజ్ఞాన సదస్సు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక భక్త సమాజం ఆధ్వర్యంలో ఆత్మజ్ఞాన సదస్సును నిర్వహించనున్నట్లు ఆధ్యాత్మిక భక్త సమాజం అధ్యక్షుడు భారత పురుషోత్తం తెలిపారు. సోమవారం సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలోని నంద్యాల జిల్లా చాగలమర్రి వేదాంతగీత శివం ఫౌండర్ శ్రీ అభినవ శంకరానంద స్వామిచే భక్తి జ్ఞాన ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నూతన కమిటీల ఎన్నిక

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో శ్రీ బాపూజీ రజక సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎనుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మామిడాల బాల మల్లేష్, ఉపాధ్యక్షులుగా మామిడాల బాబు, గణేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల శంకర్, కోశాధికారిగా మామిడాల భానుచందర్, సహాయ కార్యదర్శి జీడిగారి నాగరాజులతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మైసయ్య, బాలరాజు, రాజయ్య, బిక్షపతి, సాగర్, యాదగిరి, భాస్కర్, శంకర్, నర్సయ్య, గణేష్, అంజయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతోత్సవాల కమిటీ..

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో సోమవారం మహనీయుల జయంతోత్సవాల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కొండమడుగు మల్లేశం, వైస్‌చైర్మన్‌గా కొండమడుగు శ్రీకాంత్, కార్య నిర్వాహక కార్యదర్శిగా కొండమడుగు ప్రభాకర్, మరాటి లింగస్వామి, ప్రచార కార్యదర్శిగా పోతగల్ల రవి, సభ్యులుగా కె. శ్రీనివాస్, నరేందర్, రవి, భాస్కర్, బాలరాజు, బాను, భానుప్రకాశ్, వవన్, గౌరవ సలహాదారులుగా కొండమడుగు రాజు, ఎల్లస్వామి, స్వామి,కుమార్, సలహాదారులుగా కొండమడుగు రోషన్, ఇస్తారి, శ్రీను, ధనుంజయ్య, శ్రీను, కృష్ణస్వామిలను ఎన్నుకున్నారు.

భజరంగ్‌దళ్ మండల కమిటీ..


కాముని మనోజ్

పట్టణ కేంద్రంలో సోమవారం భజరంగ్‌దళ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా కాముని మనోజ్, కో కన్వీనర్‌గా దేవర కాశీ ఎన్నికయ్యారు. పట్టణ అధ్యక్షుడిగా దోర్నాల సతీష్, ఉపాధ్యక్షుడిగా కస్తూరి అనిల్, ప్రధానకార్యదర్శిగా సీత మణికంఠ, కోశాధికారిగా గడ్డం మహేశ్, సహాయకార్యదర్శిగా పున్న సాయికిరణ్, సభ్యులుగా ఓంప్రకాశ్, పున్నశివ, నితిన్‌రెడ్డి, రుద్ర భార్గవ్, సాగర్, రాంప్రసాద్, ఉదయ్, సుంకి నిఖిల్, ఉమాకాంత్, నరేందర్, మల్లేశ్, ప్రసాద్, రాజు, రాహుల్, ఉమామహేశ్, సుబ్రహ్మణ్యం, రజనికాంత్, నరేందర్, రవిశంకర్, విజయ్, బాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కటకం తుకారాం, గోరక్షక్ జిల్లా ప్రముఖ్ బల్లా దుర్వాసులు, బడుగు మహేశ్, చిక్క కృష్ణ, గంజి బస్వలింగం, సాహేశ్ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట : మాజీ సీఎం కేసీఆర్‌ను కలవడానికి యాదగిరిగుట్ట నుంచి గజ్వేల్‌లోని ఎర్రవెల్లి వరకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 4న చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని బీఆర్ ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రస్తుతం ఏర్పడిన కరువు, యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను కేసీఆర్‌కు వివరిస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలంతా మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ యాదవ్, కొన్యాల నర్సింహారెడ్డి, గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, దేవపూజ అశోక్, శారాజీ రాజేష్ తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

గుండాల : మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ కాంగ్రె స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఏసీపీ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు డి.కృష్ణారెడ్డి, ఇమ్మడి దశరథ గుప్తా, రాజరత్నం, కోలుకొండ యాదగిరి, టెన్నిస్‌రెడ్డి, చిందం ప్రకాష్, సంగి వేణుగోపాల్, ఎ.యాదగిరి, దార సైదులు, రామచంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

జిల్లావ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకల్లో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. – సాక్షి నెట్ వర్క్


భువనగిరి టౌన్: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


భువనగిరి టౌన్: ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు


బొమ్మలరామారం : మర్యాలలో..


సంస్థాన్ నారాయణపురంలో..


బీబీనగర్ : వెంకిర్యాలలో..


ఆత్మకూరు(ఎం) : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


చౌటుప్పల్ : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ఆలేరురూరల్ : ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య


చౌటుప్పల్ : మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు


మోత్కూరు : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఆలేరురూరల్ : రంజాన్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య


యాదగిరిగుట్ట : యాదగిరిపల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


భూదాన్‌పోచంపల్లి : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


రామన్నపేట : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


భువనగిరిటౌన్ : పూర్వీకుల సమాధుల వద్ద దువా చేస్తున్న ముస్లింలు


యాదగిరిగుట్ట : యాదగిరిపల్లి ఈద్గా వద్ద ముస్లింలతో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


మోత్కూరు : ముస్లింలకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


రామన్నపేట : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ వెంకటేశ్వర్లు


భువనగిరిటౌన్ : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నేడు దత్తప్పగూడెంలో సన్నబియ్యం పంపిణీ

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ ఎం. ఉపేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో హామీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చనగోని దేవందర్, జక్కలి రాజు, మధుసూదన్‌రెడ్డి, తంగెళ్ల సత్తయ్య, జక్కర్తి భిక్షపతి, అత్కూరి రాములు, సూరపల్లి శివాజీ, జక్కర్తి నర్సింహ్మ, సైదులు, లింగస్వామి, బుగ్గరాములు, గిరి, రామకృష్ణ, వెంకటేశం, నవీన్, నాని తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో గత నాలుగు రోజులుగా ఆలేరుకు చెందిన ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వేసవికాల శిబిరం సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాంటెండెంట్, ప్రిన్సిపల్ కటుకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు వికాస సమితి మండల అధ్యక్షుడిగా నర్సయ్య

మోత్కూరు : సమాచార హక్కు వికాస సమితి మోత్కూరు మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కలిమెల నర్సయ్యను నియమిస్తూ ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి సోమవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు .

కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలు


బోనాలు ఎత్తుకుని వస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సోమవారం శ్రీకంఠమహేశ్వర స్వామి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం కుండలను నెత్తిన పెట్టుకుని భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రధాన వీధుల గుండా మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కంఠమహేశ్వర ఆలయంలో బోనాలను సమర్పించారు. అనంతరం గౌడ పురాణం నాటకాన్ని ప్రదర్శించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2012–13లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు మోటె రాములు, ఉపాధ్యాయులు రంగయ్య, విజయేందర్‌రెడ్డి, నరసింహ, రవికుమార్, ప్రభాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కవిత, విద్యుతులత, అనురాధ, పూర్వ విద్యార్థులు గర్దాస్ మనోహన్, బోనగిరి ప్రవీన్, వెంకటేశ్, మౌనిక, మౌనిక, నవనీత పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం


కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట్ గ్రామంలో శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి అలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం స్వామి వారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్ యాదవ్, మండల బీజేపి అధ్యక్షులు వినోద్ నాయక్, నందరాజ్ గౌడ్, చిలువేరు సుధాకర్ రెడ్డి, రాజమల్లారెడ్డి, వెంకటరమణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రవీందర్ రెడ్డి, ఉపేందర్ యాదవ్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు జెట్ల రాము ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్, కార్యదర్శి వేముల నరేశ్, వల్లాల బాలరాజు, సహాయ కార్యదర్శి కొయ్యడ లింగస్వామి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న యక్షగాన ప్రదర్శన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది వేడుకలను పురస్కరించుకుని గ్రామీణ కళల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ చరిత్ర యక్షగాన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, గ్రామీణ కళల పరిరక్షణ సమితీ వ్యవస్థాపకుడు ముప్పిడి సైదులుగౌడ్, అధ్యక్షుడు గ్యార కిష్టయ్య, మాజీ అధ్యక్షులు పోలోజు శ్రీధర్‌బాబు, ఎరుకల మల్లేష్, ప్రతినిధులు, స్థానికులు దొడ్డి రాములు, బడుగు శ్రీరాములు, బడుగు బాలరాజు, చిక్క నర్సింహ్మ, ముత్యాల భూపాల్‌రెడ్డి, డాక్టర్ శ్వేతప్రియాంక, రత్న నరసింహారెడ్డి, బొంగు జంగయ్య, జెల్ల రాందాసు, ఉబ్బు వెంకటయ్య, వీసం చంద్రారెడ్డి, బడుగు లక్ష్మయ్య, బొబ్బిళ్ల మురళి, సుర్వి నర్సింహ్మ, ఉప్పల కృష్ణ, చింతకింది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


యక్షగాన ప్రదర్శనలో కళాకారులు

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేదెప్పుడో?

- ముమ్మరంగా సాగుతున్న వరికోతలు
- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు
- ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్న రైతులు


వరి కోస్తున్న యంత్రం


ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యం

గుండాల : మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కోతలు ప్రారంభమై పదిహేను రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, ధాన్యాన్ని నిల్వ చేసుకొనే అవకాశం లేకపోవడంతో రైతు లు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా రూ.500 నుంచి రూ.600 వరకు తక్కువకు వ్యాపారులు కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితులు లేవని రైతులు వాపోతున్నారు. గతంలో మండలంలోని 20 గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 12 సెంటర్లు, ఐకేపీ ఆధ్వర్యంలో 7 సెంటర్లను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేవారని యాసంగి సీజన్ వరికోతలు ప్రారంభమైనా నేటికీ కొనుగోలు కేంద్రాలు జాడే లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పకైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదు



గ్రామంలో ఏడు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేశాను. రెండు ఎకరాలలో వరి కోసి ధాన్యాన్ని ప్రై వేట్ వ్యాపారులకు విక్రయిస్తే 1900లకే కొనుగోలు చేశారు.అర్తి, హమాలీ రెండు రూపాయల కమిషన్ కట్ చేసి వారం పది రోజులకు డబ్బులు చెల్లిస్తున్నారు. దీంతో రూ.1850 క్వింటాళ్‌కు వస్తుంది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో మద్దతు ధర లేక పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితులు లేవు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు చేయాలి.

– బోయిని శ్రీను, రామారం, రైతు

వైద్య విద్యార్థులకు కాలనీవాసుల సన్మానం


వైద్య విద్యార్థులను సన్మానిస్తున్న విద్యానగర్ కాలనీవాసులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని విద్యానగర్‌కాలనీ చెందిన పలువురు వైద్య విద్యార్థులను సోమవారం విద్యానగర్‌కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సూరోజు నిఖిల్ (ఎంఎస్ ఫస్ట్ ఇయర్), కొత్త శివకుమార్, (ఎంఎస్ ఫస్ట్ ఇయర్), కందగట్ల రమ (ఎంబీబీఎస్, తృతీయ సంవత్సరం), బైరు మౌనిక, ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్), దాసోజు శ్రీజ , (బీడీఎస్ తృతీయ సంవత్సరం), అంబటి రిషిక శివాని, (బీడీఎస్ తృతీయ సంవత్సరం) చొల్లేటి సిరి (బీడీఎస్ సెకండ్ ఇయర్)లను సన్మానించి మెమొంటోలను బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా గొప్పదన్నారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధానకార్యదర్శి ముత్యాల హన్మంతరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చారి, కోశాధికారి వనం రాజు, మాజీ అధ్యక్షుడు అయ్యాడపు ప్రతాపరెడ్డి, ప్రతినిధులు కొంపల్లి వెంకట్‌రెడ్డి, ముటుకుల్లోజు ప్రభాకర్‌చారి, వీసం నర్సిరెడ్డి, బొడ్డు సంజీవరెడ్డి, దాసోజు సంపూర్ణచారి, దేవరకొండ భూపాల్‌చారి, సూరోజు సత్యనారాయణ, కొత్త వెంకటేష్, కొయ్యడ వెంకటేష్, వీరమళ్ల సూర్యనారాయణ, కాట్రగడ్డ శ్రీనివాస్, పోలోజు శ్రీనివాస్‌చారి, అంబటి శ్రీనివాస్, కృష్ణ, పర్వతాలు, గోపాల్, సామ సత్తిరెడ్డి, సత్తిరెడ్డి, పూర్ణచందర్‌రావు, సదానందచారి, కిషోర్, చెరుకు మల్లేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన బెల్లం సోమయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ.15వేలు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ చిత్తలూరి హన్మంతరావు, మాజీ సర్పంచ్ చిత్తలూరి రమేష్, ర మేష్, అశోక్, సోమయ్య, సోమయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన వనం బాలరాజు ఇటీవల మృతి చెందాడు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–03 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం మృతుడి కుటుంబానికి రూ. 52వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, శివకుమార్, ఉపేందర్ పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న బాల్య స్నేహితులు